BHARATH SAMACHAR DIGITAL

8, అక్టోబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

భూ భారతి ధరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలి



భారత్ సమాచార్, మంచిర్యాల జిల్లా: భూ భారతి కింద వచ్చిన ధరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య సూచించారు. బుధవారం తాండూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చినందున ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కరించాలని, అసైన్డ్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.అయన వెంట తహశీల్దార్ జ్యోత్స్న, డిప్యూటీ తహశీల్దార్ కల్పన సిస్టమ్ ఆపరేటర్ మహేష్ సిబ్బంది ఉన్నారు.

మరిన్ని కథనాలు:

> స్థానిక ఎన్నికల్లో పోటీకి దరఖాస్తు చేయలేదు: మహేందర్ రావు

© 2025 Bharath Samachar